ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

సాధారణ పరిపాలన శాఖ – ప్రోటోకాల్ – అతిథి గృహం – గౌరవ ముఖ్యమంత్రి గారి నివాసం ప్రక్కనే ఉన్న "ప్రజా వేదిక" ను గౌరవ ముఖ్యమంత్రి గారి నివాసంకు అనుబంధం చేస్తూ - ఉత్తర్వులు - జారీ.

సాధారణ పరిపాలన (ప్రొ.బి) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెం.206 **తేదీ:29-01-2019**

ఈ క్రింది వాటిని చదవండి.

1. జి.ఓ.ఆర్.టి.నెం. 3739, సాధారణ పరిపాలన (గెస్ట్ హౌస్) శాఖ తేదీ:21.12.2015.
2. కమీషనర్, కాపిటల్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ, విజయవాడ వారి లెటర్ నెం.CRDA/14024(34)/125/2018, **తేదీ:**19.12.2018.

& & &

ఉత్తరువు :

పైన పేర్కొన్న ప్రభుత్వ ఉత్తర్వులు 1 లో, ఉండవల్లి లోని లింగమనేని గెస్ట్ హౌస్ ను గౌరవ ముఖ్యమంత్రి గారి అతిథి గృహంగా (తాత్కాలికంగా) పరిగణించబడుతూ రహదారులు మరియు భవనాలు శాఖ వారు అవసమైన పనులను చేయటానికి నిధుల మంజూరు కోసం మరియు అవసమైన చర్య తీసుకోవడానికి ఉత్తర్వులు జారీ చేయటమైనది.

2. కమీషనర్, కాపిటల్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ, విజయవాడ వారు పైన పేర్కొన్న తమ లేఖ 2 లో ప్రభుత్వ సూచనల ప్రకారం, "ప్రజా వేదిక" నిర్మించి దానిని వివిధ సమావేశాల, ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించుకోవటానికి నిర్దేశించినట్లు పేర్కొన్నారు. మరియు ఇటీవల తమ సంస్థ యొక్క కార్యక్రమాలపై జరిగిన సమీక్ష సమావేశంలో "ప్రజా వేదిక" భవనాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి నివాసంకి అనుబంధంగా మార్చాలని నిర్ణయించి తదనుగుణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారని పేర్కొంటూ తగు ఉత్తర్వులు జారీ చేయాలని అభ్యర్థించడమైనది.

3. ఈ విషయంను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, కమీషనర్, కాపిటల్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ, విజయవాడ అభ్యర్థన మేరకు ప్రభుత్వం వారు, గౌరవ ముఖ్యమంత్రి గారి నివాసానికి ప్రక్కన ఉన్న "ప్రజా వేదిక" ను వివిధ విభాగాల ప్రభుత్వ అధికారులతో అధికారిక సమావేశాలు మరియు ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించుకోవటానికి ప్రస్తుతం ఉన్న గౌరవ ముఖ్యమంత్రి గారి నివాసానికి (తాత్కాలికంగా) అనుబంధం చేయటమైనది.

4. పై ఉత్తర్వులకు అనుగుణంగా కమీషనర్, కాపిటల్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ, విజయవాడ, డైరెక్టర్ అఫ్ ప్రోటోకాల్, చీఫ్ ఇంజనీర్ (రహదారులు మరియు భవనాలు) వారిని అవసరమైన తగు చర్య తీసుకోవాలని ఆదేశించటమైనది.

5. ఈ ఉత్తర్వులు జారీ చేయటానికి ఆర్థిక శాఖ సమ్మతి అవసరం లేదు.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి

ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

క్రింది వారికి :

కమీషనర్, కాపిటల్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ, విజయవాడ.

జిల్లా కలెక్టర్, గుంటూరు మరియు కృష్ణ.

సంచాలకులు, ప్రోటోకాల్ శాఖ, నవులూరు, మంగళగిరి.

చీఫ్ ఇంజనీర్ (రహదారులు మరియు భవనాలు) శాఖ.

కాఫీ టూ:

రహదారులు మరియు భవనాలు శాఖ.

పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ.

రెవిన్యూ శాఖ.

ముఖ్యమంత్రి గారి ప్రత్యేక ముఖ్య కార్యదర్శి గారి వ్యక్తిగత కార్యదర్శి.

ప్రధాన కార్యదర్శి గారి వ్యక్తిగత కార్యదర్శి.

ఎస్ఎఫ్ / ఎస్సి.

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి